

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం,24 జూన్ 2025

8 పేజీలు


### అర్జీలకు నాణ్యమైన

## పరిష్కారం అందివ్వాలి





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** వివిధ సమస్యల పరిష్కార నిమిత్తం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం అందివ్వాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జేసీ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డీ.పెద్దిరాజు, ఎస్ఎస్ఏ పీవో వేణుగోపాలరావు ఇతర అధికారులతో కలిసి హాజరై, జిల్లా చుట్టుప్రక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశు ధ్యం, తల్లికి వందనం ఆన్ లైన్ సమస్యలు వంటి అంశాలకు చెందిన మొత్తం 335 అర్జీలు అందాయి. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ షణ్మోహన్.. మాట్లాడుతూ ప్రజలలో సంతృప్తి స్థాయిని పెంచేలా పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారించాల న్నారు. పరిష్కరించిన దరఖాస్తులను జిల్లా అధికారి ఆడిటింగ్ చేయాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్‌చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్‌కి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రీ ఓపెన్

- తరువాయి 2లో..

### వైసీపీ కార్యకర్త చెల్లి సింగయ్య మృతి

## చాలా బాధాకరం

-అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చెల్లి సింగయ్య మృతి పట్ల అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. ఈసంఘటనచాల బాధాకరమని, పార్టీకి తీరనిలోటు అనిఅన్నారు. రావులపాలెం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో జగ్గిరెడ్డి మాట్లాడుతూ సింగయ్య మృతికి ముమ్మాటికి బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదే అన్నారు. జగన్ మోహన్ రెడ్డికి తగిన భద్రత కల్పించకపోవడమే ఇందుకు కారణమని, రోప్ పార్టీ ఏర్పాటుపై నిర్లక్ష్యం చూపారని ఆరోపించారు. ఇక ఈ ఘటనలో

- తరువాయి 2లో..

## సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ

### తగు పరిష్కార మార్గాలు చూపాలి..

- జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారి





**అమలాపురం,మేజర్‌న్యూస్:** ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమానికి విచ్చేసే అర్జీదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ క్రియాత్మకంగా తగు పరిష్కార మార్గాలు నాణ్యతతో చూపాలని జిల్లారెవెన్యూ అధికారి రాజకుమారి అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక మీకోసం కార్యక్రమంలో సుమారు 242అర్జీలు వివిధ సమస్యలపై అర్జీదారుల నుండి డిఆర్ఓ రాజకుమారి, ఏవో కాశీ విశ్వేశ్వరరావు, సర్వే ఏడి కె.ప్రభాకర్, డిఎండిఓ రాజేశ్వరరావుస్వీకరించారు. ఈ సందర్భం గా డిఆర్ఓ మాట్లాడుతూ పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారం చూపాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. పీజీఆర్ఎస్‌లో నమోదవుతున్న అర్జీలకు నిర్ణీత గడువులోగా పరిష్కారంచూపాల్సినబాధ్యత అధికారు లపై ఉందన్నారు. అర్జీలు ఏ స్థాయిలోనూ పెండింగ్ ఉండరాదన్నారు. అర్జీదారుల సమస్యను అధికారులు ఓపిగ్గా విని పరిష్కార మార్గాన్ని తెలపాల్సిన బాధ్యత ఉందన్నారు. సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని అర్జీదారులలో

- తరువాయి 2లో..

## జిల్లా ఎస్పీని కలిసిన బాధితులు

### - భారీగా తరలివచ్చిన మార్వాడీలు



**కరప,మేజర్‌న్యూస్ :** రాజస్థాన్ నుంచి వచ్చి కరపలో చిరు వ్యాపారం చేసుకుంటున్న గోవింద్, లీలా బంజారాల కుమార్తెను ఇదే గ్రామానికి చెందిన 23 ఏళ్ల యువకుడు కిడ్నాప్ చేసి తీసుకెళ్లి పోయాడు. ఈనెల 8వ తేదీన బాలిక తల్లిదండ్రులు కరప పోలీసులకు ఫిర్యాదు చేసారు.

కరప పోలీసులు మిస్సింగ్ కేసునమోదు చేశారు. అనంతరం వారి ఇంటి పక్కనుండే ఆ యువకుడు కూడా కనపడడం లేదని తెలియడంతో ఆ యువకుడే ఆ బాలికను తీసుకెళ్లినట్లు పోలీసులు నిర్ధరించారు. రూరల్ సీఐ చైతన్య కృష్ణ, కరప ఎస్ఐ తోటసునీత పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. వారిసెల్ నెంబర్లు, ఇంస్టాగ్రామ్, వాట్సాప్, ఫేస్ బుక్ తదితర పూర్తి వివరాలు ఆరా తీశారు. అయినా వారికి ఎలాంటి ఆచూకీ లభించలేదు. పది రోజుల నుంచి సిఐ, ఎస్ఐ బృందం పూర్తిగా ఇదే కేసుపై దృష్టి పెట్టింది. కానీ ఎలాంటి ఆధారాలు లభించకుండా ఆయువకుడు జాగ్రత్త పడినట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలో తనకుమార్తె కనపడక పోవడంతో తిండి తినడం మానేయడంతో బాలిక తల్లి అస్వస్థత గురై చికిత్స పొందుతోంది. అయినప్పటికీ సోమవారం బాలిక తల్లిదండ్రులతోపాటు కాకినాడ ఇతర ప్రాంతాలకు చెందిన మార్వాడీలు 50 మంది పైగా జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ను కలిశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసారు. అక్కడి నుంచే ఎస్పి బిందుమాధవ్ కరప ఎస్ఐతో మాట్లాడారు. 16రోజులు దాటింది ఎఫ్ఐఆర్ వేసి, వెంటనే దీనిపై దృష్టిపెట్టి బాలికఆచూకీ కనుగొనాలని ఆదేశించారు. మూడురోజుల్లోగా సమస్య పరిష్కరిస్తా మని ఎస్పి వారికి హామీ ఇచ్చారు. అనంతరం వారు కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అక్కడ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం గాని రాష్ట్రం నుంచి చిరు వ్యాపారం చేసుకుంటున్న

- తరువాయి 2లో..

# దుశ్చర్యకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలి



జగ్గంపేట,మేజర్‌న్యూస్ : కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ ఐపీఎస్ వారు కాకినాడజిల్లాలో ఎక్కడా వన్యప్రాణులవేట ఉండకూడదని, విద్యుత్ వైర్లను అమర్చి వేట,నాటు బాంబ్స్ యర వేసి వేట, నాటు తుపాకీ లతో వేటాడిన ఎవరైనా అటువంటి దుశ్చర్యకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. పెద్దాపురం ఎస్‌డిపివో శ్రీహరి రాజు పర్యవేక్షణలో, జగ్గంపేట సిఐ వైఆర్‌కె ఆధ్వర్యంలో గండేపల్లి ఎస్సై శివ నాగబాబు మరియు సిబ్బంది గండేపల్లి కె.గోపాల పురం గ్రామ శివారులో 4 మంది నాటు తుపాకీ తో 2 బైక్స్ మీద ఐరన్ బాల్స్, తుపాకీ మందుతో వన్యప్రాణుల వేట కు ప్రిపేర్ అయి రాగా వారిలో ముగ్గురు అరెస్ట్, మరో వ్యక్తి పరారీ అయ్యారు.

ఎ 1.జి.నాగార్జున ఏజ్ 29

ఎ 2.ఎం.రాంబాబు ఏజ్ 35

ఎ 3.జి.సత్తిబాబు ఏజ్ 36

ఎ4. పారిపోయిన వ్యక్తి రాజమండ్రి కి చెందిన వీరబాబు

స్వాధీనం చేసుకున్నవి:

1.సింగల్ బ్యారల్ నాటు తుపాకీ
2. 12 మీడియం ఐరన్ బాల్స్ మరియు 65 స్మాల్ ఐరన్ బాల్స్
3. మూడు మొబైల్ సెల్ ఫోన్స్
4. రెండు మోటార్ బైక్స్
5. రెండు ఎడ్ టార్చ్ లైట్లు
6. రెండు రకాల తుపాకీ ఫైర్ చేయటానికి ఉపయోగించే పౌడర్లు

క్రైం నంబరు 149/2025 యు/ఎస్ సెక్షన్ 25 ది ఆర్మ్స్ యాక్ట్ 1959 మరియు అమెండ్మెంట్ యాక్ట్ 2019 గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ముద్దాయిలు కోర్టు లో ప్రవేశపెట్టగా 07.07.2025 వరకు రిమాండ్, సబ్ జైలుకు తరలించినట్లు సిఐ వైఆర్‌కె తెలిపారు.

# జిల్లా ఎస్పీని కలిసిన బాధితులు

**మొదటిపేజి తరువాయి**

తమ బాలికను తీసుకెళ్లిపోయారని కన్నీటి పర్యంతమయ్యారు. మార్వాడీలంతా ఏకతాటిపైకొచ్చి ఆ యువకుడిపై ఫోక్సో డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు బాలికతో పాటు ఆ యువకుడి స్నేహితులను విచారిస్తున్నారు. ఎలాంటి చిన్న ఆధారం దొరికినా అక్కడికి వెళ్లి వారిని తీసుకొచ్చేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. బాలిక ఫోటో, ఫోన్ నెంబర్ పోలీస్ స్టేషన్, ఎస్ఐ, సిఐ నెంబర్లతో కూడిన పోస్టర్లను ఎస్ఐ సునీత హైదరాబాద్ కూడా పంపించారు. బాలిక తల్లి పూర్తి అస్వస్థకు గురైంది. ఆమె పరిస్థితి చూసి తమకు భయమేస్తుందని మార్వాడీలు చెబుతున్నారు. మార్వాడి సంఘం నాయకుడు అమన్ జైన్ కూడా అధికారులతో మాట్లాడారు. అదేవిధంగా జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణవేణి అధికారులతో మాట్లాడి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని సూచించారు. అధికారులు ప్రయత్నం చేస్తున్నప్పటికీ 16 రోజులుగా ఆ యువకుడు లేదా బాలిక ఆచూకీ దొరక్కపోవడంతో పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికే కాకినాడ జిల్లాలో కొందరు అదృశ్యమైన కేసులను కేవలం గంటల వ్యవధిలో పోలీసులు చేదించారు. కానీ ఈ కేసు మాత్రం వారికి చిక్కుముడిగా మారింది. ఎస్ఐ సునీత నాలుగు రోజుల నుంచి పోలీస్ స్టేషన్లోనే ఉండి అన్ని వివరాలు తీస్తున్నప్పటికీ ఎక్కడా చిన్న ఆధారం కూడా దొరకడం లేదు. తల్లిదండ్రులు మాత్రం బాలిక కోసం తిండి తినకుండా పోలీస్ స్టేషన్ వద్ద పడిగాపులు పడుతున్నారు.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి సోమవారం ఏలూరు మండలం గౌరవరంకు చెందిన కలగర రత్న సంపత్, సమత దంపతులు రూ.51,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సూపర్నెంట్ రాంబాబు స్వామివారి చిత్రపటం అందించారు.

## రంపచోడవరం తహసీల్దార్‌గా బాలాజీ



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం మండల తహసీల్దార్‌గా సిహెచ్ బాలాజీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు రంపచోడవరం మండలంలో తహసీల్దార్ గా పనిచేసిన పి.రామకృష్ణ గోకవరం మండలానికి బదిలీ అయ్యారు. అయన స్థానంలో ప్రస్తుతం మారేడుమిల్లి మండలంలో తహశీల్దారుగా పనిచేయుచున్న బాలాజీ అదనపు భాద్యతలు సోమవారంస్వీకరించారు. ఈ సందర్భంగా నూతన తహశీల్దారు బాలాజీకి గోకవరం బదిలీ అయిన తహసీల్దార్ రామకృష్ణ, ఆఫీస్ సిబ్బంది, గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు స్వాగతం పలికారు.

## ప్రభుత్వ ఫధకాలలపై అవగాహన



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:**మండలంలోని బర్రింకల పాడులో ధర్తీ ఆబాజనభాగిదారి అభియాన్ పీఎం-జన్మన్ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామంలో సమావేశం తాటియకుల గూడెం పంచాయతీ సర్పంచ్ వనమా రాంబాబు ఎంపీడీవో నిఖిల్ మధు చరణ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. శిబిరాన్ని సందర్శించిన గ్రామ ప్రజలు వివిధ పథకాల వివరాలు తెలుసుకొని లబ్ధి పొందేందుకు దరఖాస్తులు సమర్పించారు. ప్రత్యేకంగా పిఎంజెజెబివై,పీఎం ఎస్బి వై పథకాల ప్రాముఖ్యతను అధికారులు గ్రామస్థులకు వివరించగా ప్రజల్లో ఆసక్తి పెరిగి అనేక మంది బీమా ప్రయోజనల కొరకు దరఖాస్తులు ఇచ్చినట్లు ఎంపీడీవో నిఖిల్ మధు చరణ్ తెలిపారు. అలాగే టిబి మరియు సికిల్ సెల్ వ్యాధుల స్క్రీనింగ్ కొరకు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు.

# అర్జీలకు నాణ్యమైన పరిష్కారం అందివ్వాలి

**మొదటిపేజి తరువాయి**

అయ్యే దరఖాస్తుల పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ అర్జీలను మీకోసం.ఏపీ.జివోవి.ఇన్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల నమోదు, అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్త చెల్లి సింగయ్య మృతి

# చాలా బాధాకరం

**మొదటిపేజి తరువాయి**

ఎ1గా సీఎం చంద్రబాబునాయుడు, ఎ2గా హెూంమంత్రి , ఎ3గా డీజీపీ బాధ్యులుగా చేర్చాలంటూ ఆయన డిమాండ్ చేశారు.ఇక మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనాన్ని వృధా ఖర్చు చేస్తుందని ఆరోపిస్తూ యోగాంధ్ర కార్యక్రమానికి రూ.300 కోట్లు ఖర్చు చేయడం పూర్తిగా ప్రజల సొమ్మును వృథా చేయడమే అని విమర్శించారు. ప్రముఖ సినిమా డైలాగ్‌ను ఉదహరిస్తూ ఆయన ఒక సినిమాలో బావ కళ్లల్లో ఆనందం చూడాలని మర్డర్ చేశానని చెప్పే డైలాగ్ ఉంటుంది, ఇప్పుడు రాష్ట్రాన్ని మర్డర్ చేస్తున్న దుష్టచతుష్టయం చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ కలిసి ప్రధాని మోదీ బావ కళ్ళల్లో ఆనందాన్ని చూడాలని పనిచేస్తున్నారు అంటూ విమర్శించారు. కూటమి ప్రభుత్వం చెప్పిన 48 గంటలు కాదు 48 రోజులు గడుస్తున్నా, రైతుల పంట బకాయిలు ఇప్పటివరకు చెల్లించని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. సింగయ్య మృతిపై ప్రభుత్వం తక్షణమే విచారణ జరిపించి, బాధ్యులను శిక్షించాలని జగ్గిరెడ్డిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కుడుపూడి శ్రీనివాసరావు, గొలుగూరి ముని రెడ్డి, కప్పల శ్రీధర్, కర్రి నాగిరెడ్డి, సాకా ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పట్ల సానుకూలంగా

# స్పందిస్తూ తగు పరిష్కార మార్గాలు చూపాలి..

**మొదటిపేజి తరువాయి**

కలిగించాలన్నారు. అర్హతను పరిశించాలని, అనర్హత ఉంటే తగిన కారణాలను అర్జీదారునికి వివరించాలన్నారు. పరి ష్కారమైన అర్జీదారుల తో ఐవీఆర్ఎస్ ద్వారా ఉన్నతాధికారులు వారి సంతృప్తి స్థాయిని తెలు సుకోవడం జరుగు తుందన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను అవసరమైతే సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయి లో స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరి పరిష్కారం ఉండాలన్నారు. గడువులోగా పరిష్కరించాల్సిన అర్జీలపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. స్వీకరించిన అర్జీ మరల ఓపెన్ కాకుండా సకాలంలో పూర్తిగా విచారించి నిబంధనలకు లోబడి తగు పరిష్కార మార్గాలు పూర్తిస్థాయిలో నాణ్యతతో చూపి, రీఓపెన్‌కు ఆస్కారం లేకుండా చర్య లు తీసుకోవాలని ఆదేశించారు. మానవ సేవయే మాధవ సేవగా భావించి ప్రతి అధికారి మంచి ఆలోచన దృక్పథంతో ప్రజలకు సేవాభావంతో మేలు చేకూర్చాలన్నారు. ప్రతి అధికారి తమ వద్ద కు వచ్చిన ప్రతి సమస్యపై లోతైన విచారణ, ఆలోచన చేసి శాశ్వత ప్రాతిపదికన ఆ యొక్క సమస్యలకు పరిష్కార మార్గాలు దూరదృష్టితో చూపాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రతివారం ముఖ్యమంత్రి పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కార సరళిపై సమీక్షించడం జరుగుతుందని కావున అధికారులు పిజిఆర్ఎస్ పై ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో సమస్యలకు తగు పరిష్కార మార్గాలు పూర్తిగా చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, ఎల్‌డిఎం కేశవ వర్మ, సాంఘిక సంక్షేమ శాఖ జేడి పి.జ్యోతిలక్ష్మి దేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.దుర్గారావు దొర , వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో గణితం మరియు గణన ఆవిష్కరణలపై అంతర్జాతీయ సమావేశం



**–అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు పట్టు సాధించాలి**
**–ప్రొఫెసర్ డాక్టర్ ఏ ఎస్ ఎన్ చక్రవర్తి**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కంప్యూటర్ సైన్స్, గణిత శాస్త్రం మరియు ఎన్ టి ఎల్ టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో గణితం మరియు గణన ఆవిష్కరణలపై రెండురోజుల అంతర్జాతీయ సమావేశం ఘనంగా ప్రారంభించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. పరిశోధకులకు మరియు విద్యార్థులకు కంప్యూటర్ రంగంలో మరియు గణిత శాస్త్ర విభాగంలో జరుగుతున్న మార్పులు, ఆధునిక పోకడలు,శాస్త్ర సాంకేతిక అంశాలపై అంతర్జాతీయ సదస్సు ఆదిత్య డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన మరియు ప్రార్ధనా గీతం తో ప్రారంభమైన ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ విభాగంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని,కృత్రిమమేధాతో పాటు సాఫ్ట్వేర్ రంగానికి అవసరమైన కోర్సులను ఏర్పాటు చేసి, విద్యార్థులకు అవసరమైన సాంకేతికతను అందిస్తున్నామని అన్నారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ పరిశోధనా వికాసానికి, భావ వినిమయానికి,నూతనప్రాజెక్టులు రూపొందించడానికి నిర్వహించడానికి ఇటువంటి సదస్సులు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జేఎన్టీయూ కాకినాడ ప్రొఫెసర్ డాక్టర్ ఏఎస్ఎన్ చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థులు ప్రయోగాత్మకంగా నేర్చుకున్నప్పుడు మరిన్ని అంశాలనుతెలుసుకుంటారని అన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు పట్టు సాధించాలని తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఆదిత్య విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ కెవిఎస్ రామచంద్ర మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు నూతనంగా తయారు చేయవలసిన ప్రాజెక్టుల గురించి, పరిశోధన విభాగాల గురించి ప్రస్తావించారు. ప్రత్యేక ఆహ్వానితులు యు లెర్న్ సిఇఓ,ఎన్ విజయరామగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు టెక్నాలజీతో పాటు, , కమ్యూనికేషన్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలని, కొన్ని ప్రత్యేక సర్టిఫికేట్ కోర్సులను చేయాలనిఅన్నారు. ఈకార్యక్రమాన్ని నిర్వహించిన కంప్యూటర్ సైన్స్ విభాగాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి వివిఎస్ఎన్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ సి.సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# "టీబీ ముక్త్ భారత్" పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



అనపర్తి,మేజర్‌న్యూస్ : టిబి రహిత సమాజం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, టీబీ వ్యాధిపై ప్రజలు అవగాహన కల్పించుకొని పూర్తిగా నివారించుకోవాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం అనపర్తి ఏరియా ఆసుపత్రిలో టిబి ముక్త్ భారత్ పోస్టర్ ను ఎమ్మెల్యే నల్లమిల్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు "టీబీ ముక్త్ భారత్" ద్వారా టీబీ ని అరికట్టాలని ప్రయత్నం చేయడం జరుగుతుందని, టీబీ వ్యాధి గురించి, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డాక్టర్స్ అందరూ ప్రజలకు, పేసెంట్స్ కు అవగాహన కల్పించాలని అన్నారు. టీబీ వ్యాధికి పూర్వకాలంలో సరైన వైద్య సదుపాయాలు ఉండేవి కావని, ఇప్పుడు సరైన వైద్య సదుపాయాలను కల్పించి టీబీని నివారించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి టౌన్ ఎన్డీఏ నాయకులు, వైద్యులు, వైద్యేతర సిబ్బంది, హెచ్‌డిఎస్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి జాతరకు భారీ ఏర్పాట్లు

**– అమ్మవారి దర్శనానికి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు**
**– అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ**





**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రసిద్ధిగాంచిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి ఆషాఢ మాస జాతర మహెూత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ ఏర్పాట్లును స్థానిక ప్రజాప్రతినిధులు, దేవదాయ శాఖ ఉన్నతాధికారుల సూచనలతో అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ తెలిపారు. ప్రతీ ఆషాఢ మాసంలో నెల రోజుల పాటు శ్రావణం మొదటి వారం వరకు ఇక్కడ జాతర జరుగుతుంది. ఈ జాతర 24వ తేది మంగళవారం రాత్రి జాగరణ అనంతరం 25వ తేది నుంచి అమ్మవారి జాతర మహెూత్సవాలు ప్రారంభమవుతాయి. అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ తెలుపుతూ దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ఉత్సవమూర్తిని రథంపై ఉంచి రథోత్సవంతో పాటు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. తప్పెటగుళ్ళు, పెద్దపులి ఆట, శూలాల సంబరం, కాళికాదేవి వేషధారణలు, పొడవు కాళ్ళు, కాంతారా, అఘోరా తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆషాఢ జాతరలో మంగళ, శుక్రవారాలలో సాయంత్రం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. జూలై 4వ తేదిన అమ్మవారి దర్శనం భక్తులకు ఉండదని, 5వ తేదిన సంప్రోక్షణ అనంతరం అమ్మవారి దర్శనం యదావిధిగా ఉంటుందని తెలిపారు. లక్షలాది మంది వచ్చే జాతర కావడంతో స్థానిక పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు క్యూలైన్లు, చలువ పందిర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఈ జాతరలో నిర్వహించడంతో పాటు భక్తులకు అందుబాటులో ఉంటారన్నారు. ప్రజలు, దాతలు సహకారంతో ఈ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ విజయలక్ష్మీ తెలిపారు.

# పోలింగ్ బూత్‌లను పరిశీలించిన తహశీల్దార్ వెంకటలక్ష్మీ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఎన్నికల కమీషన్ అధికారులు, ఉన్నతాధికారుల సూచనల మేరకు తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ, మండలంలోని మర్లావ (24, 25), కాండ్రకోట (5,6,7,8), గుడివాడ (17) పోలింగ్ బూత్‌లను ఆమె పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా పోలింగ్ బూత్‌ల నందు మౌళిక వసతులు మంచినీరు, కరెంట్, వెలుతురు, బాత్రూమ్‌లు, వికలాంగులు ఓటేసేందుకు ర్యాంప్‌లును పరిశీలించి తెలుపుతూ పెద్దాపురం నియోజకవర్గంలో 201 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 1200 ఓటర్లు కన్నా ఎక్కువ ఉన్న పోలింగ్ బూత్‌లను పరిశీలించి, అదనంగా పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, దానిలో భాగంగానే పోలింగ్ బూత్‌లను పరిశీలించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆమె వెంట వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కిండ్రలో ధర్తి ఆబ జన్ భగిదర్ అభియాన్ అవగాహన సభ



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** మండలంలోని కిండ్ర గ్రామంలో ధర్తి ఆబ జన్ భగిదరి అభియాన్ అవగాహన ప్రయోజన సంతృప్తిపి విటిజిల గ్రామసభ నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ గ్రామ సభ సర్పంచ్ భూసరి సత్యనారాయణ అధ్యక్షతన ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావుఆధ్వర్యంలో జరిగింది. పీఎం, డి ఏ, జేజు యుఏలో ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్ కనెక్టివిటీ లక్ష్యంగా గ్రామ అభివృద్ధి, జరుగుతుందని ఎంపీడీవో అన్నారు.

ఆర్ఐ చల్లయ్యమ్మ, ఏపీఎం రామాంజనేయులు, ఏపీఓ శ్రీనివాసరావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ నాయక్, విఆర్వో ద్రాక్షాయిని, మెడికల్ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

# మండల ఐటీడీపీ అధ్యక్షుడిగా సాయి



**కొత్తపేట,మేజర్‌న్యూస్ :** మండల ఐటీడీపీ అధ్యక్షుడిగా మంతెన సూర్య సాయి మరోసారి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా సాయి మాట్లాడుతూ నిరంతరం కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్తానని తెలిపారు. పార్టీ అభివృద్ధి కి నా వంతు సహకారం అందిస్తానని అన్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సాయికి ఈ పదవి దక్కడంతో ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందించారు.

స్థలాలు అమ్మకం
కాతేరు to కొంతమూరు HP గ్యాస్ గొడౌన్ దగ్గర ద్వారక వీధిలో పడమర, ఉత్తరం రోడ్ 300 చ॥గ॥ తూర్పు, ఉత్తరం రోడ్‌లో 150 చ॥గ॥ చుట్టూ ప్రహరీ గోడతో అమ్మకం.
98869 03208
90521 71262

TO - LET
కాకినాడ కొవ్వాడ దగ్గర
SKS (శ్రీ కృష్ణ సాయి) మెగా టౌన్‌షిప్ లో
1155 Sq Ft గల
ఖాళీ డాబా అద్దెకు కలదు
యోగా మరియు ఫిట్‌నెస్ సెంటర్
లేదా రూఫ్ గార్డెనింగ్ కు అనుకూలం.
95150 17492.

# పేదవాని ఆరోగ్యానికి ప్రభుత్వం అండ




## -వైద్య రంగానికి పెద్ద పేట
## -అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి

**అనపర్తి, మేజర్ న్యూస్** : అనారోగ్యంతో ఉన్న ప్రతి పేదవారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్రప్రభుత్వంవారికిఅండగా నిలుస్తుందని, వైద్య రంగానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం అనపర్తి ఏరియా ఆసుపత్రిలో నూతనంగా ముగ్గురు డాక్టర్స్, పదకొండు మంది నర్సులు జాయిన్ అయ్యారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ రోజున గవర్నమెంట్ ఆసుపత్రిలో, కార్పొరేట్ ఆసుపత్రికి ఏమాత్రం తీసుకోకుండా అందరికీ వైద్యశాల అందిస్తున్నారని, పేద వారికి మెరుగైన వైద్యం అందించాలనే సద్దుదేశంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్న అన్నారు.అనపర్తి ఏరియా హాస్పిటల్ లో ఖాళీగా ఉన్న సివిల్ సర్జన్ – జనరల్ మెడిసిన్, చర్మవ్యాదుల వైద్య నిపుణులు, ఎముకల వైద్య నిపుణులు, నర్సింగ్ సూపరింటెండెంట్, హెడ్ నర్స్ మరియు 11 మంది స్టాఫ్ నర్సుల పోస్టు భర్తీ చేయడం జరిగిందని, జిల్లాలో మొట్టమొదటి సారిగా ఐపిహెచ్ఎల్ ( ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబరటరీ)ల్యాబ్‌ను అనపర్తి ఏరియాహాస్పిటల్‌కు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. దీనిద్వారా అనేక రకాల పరీక్షలు నిర్వహించవచ్చని అన్నారు. ఆసుపత్రి నూతన భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యేఅధికారులను ఆదేశించారు.హాస్పటల్ వైద్యులు, వైద్య సిబ్బంది పేషెంట్స్‌తో ప్రేమగా ఉంటూ, ప్రేమగా మాట్లాడాలని ఎవ్వరికి ఏవిధ మైన ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈకార్య క్రమంలోఅనపర్తిటౌన్ఎన్డీఏనాయకులు, ఆసుపత్రివైద్యులు ,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన మునిపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్



**పెరవలి,మేజర్‌న్యూస్** : గత నెల రోజులు జరుగుచున్న మునిపల్లి గ్రామీణ ప్రీమియర్ క్రికెట్ పోటీలు ఆదివారం ఉదయం తో ముగిసాయి. 22వ తేదీ ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి కానూరు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వైనాట్ గ్రూప్ వ్యవస్థాపకులు జుజ్జరపు వెంకటరాయుడు( వైనాట్ రాయుడు), సమిశ్రీగూడెం సబ్ఇన్స్పెక్టర్ బాలాజీ పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు.ఈ సందర్బంగా ఎస్సై బాలాజీ మాట్లాడుచూ పట్టణాలకే పరిమితమైన ఇటువంటి క్రికెట్ పోటీలు గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించడం వల్ల గ్రామీణ యువత మాదక ద్రవ్యలు, వ్యాసనాలు లకు ఆకర్శితులు కాకుండా ఆరోగ్యం, ఫిటినెస్ పొందడానికి దోహద పడుతుందని తెలిపారు.మరొక అతిథి వాణిద్యవేత్త "వైనాట్ " రాయుడు మాట్లాడుచూ గ్రామీణ ప్రాంతాలలో క్రికెట్ క్రీడ పట్ల, ఫిట్నెస్ పట్ల ఆసక్తి యువతలో కలిగిస్తే భవిష్యత్‌లో రంజీ లాంటి, రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయి క్రీడా కారులను తయారు చేయడానికి ఇటువంటి వేదికలు దోహదపడతాయని,ఈ టోర్నమెంట్ నిర్వహించిన శ్రీనివాసు మరియు మునిపల్లి ఎంపీఎల్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు జజ్జవరపు వెంకట సత్యనారాయణ, సుంకవల్లి మధు,సోల్మన్ రాజు, జనసేన అధ్యక్షులు భావన సురేష్, దుర్గయ్య, పూర్ణ, ఇంద్ర, సీతయ్య నాయుడు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య యూనివర్సిటీలో "గ్రౌండ్ ఇంప్రూవ్‌మెంట్ టెక్నిక్‌లలో ఇటీవలి పురోగతుల"పై వారం రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ప్రారంభం



**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ"గ్రౌండ్ ఇంప్రూవ్‌మెంట్ టెక్నిక్‌లలో ఇటీవలి పురోగతులు" అనే అంశంపైవారం రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఘనంగా ప్రారంభమైనట్లు డిప్యూటీ ప్రో. ఛాన్సలర్. డా.ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమాన్ని జె.ఎన్.టి.యు.కె ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ డైరెక్టరేట్, జె.ఎన్.టి.యు.కే కాకినాడ సివిల్ ఇంజనీరింగ్ విభాగంమరియు ఆదిత్య యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయని అన్నారు. ప్రారంభ సమావేశానికి వివిధ ఇంజనీరింగ్ కాలేజీల నుంచి ఫ్యాకల్టీ సభ్యులు హాజరయ్యారు. భూస్థిరీకరణ మరియు మట్టి పరంగా సాంకేతిక అభివృద్ధిపై తాజా సమాచారాన్ని అందించేందుకు ఈవేదికఎంతోచక్కగా నిలిచింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన జేఎన్‌టీయూ కాకినాడ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.వి.ఆర్.ప్రసాదరాజుసభను ఉద్దేశించి మాట్లాడుతూ, నిరంతర అధ్యయనం మరియు భూమి మెరుగుదల సాంకేతికతలలో జరిగేఅభివృద్ధి ప్రాధాన్యతపైతన విలువైన అభిప్రాయాలను పంచుకున్నారు.మొదటి రోజుకార్యక్రమంలో ప్రఖ్యాత ఉపన్యాసకులు ప్రొఫెసర్ బి.ఆర్.ఫణికుమార్(ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల) మరియు ప్రొఫెసర్ వి.రమణ (ఎన్.ఐ.టి.వరంగల్) తమ శోధన పరమైన అనుభవాలను పంచుకున్నారు.

ప్రొఫెసర్ ఫణికుమార్ "గ్రాన్యులర్ పైల్స్ ద్వారా మృదువైన మట్టిని మెరుగుపరచడం"అనే అంశంపై ప్రసంగించగా, ప్రొఫెసర్ రమణ "భూమి మెరుగుదలలో తాజా ధోరణులు"పై సమగ్రమైన ఉపన్యాసం ఇచ్చారు.ఈ కార్యక్రమం వారం రోజుల పాటు కొనసాగుతుంది, ఇందులో ప్రముఖ విద్యావేత్తలు మరియు పరిశ్రమ నిపుణులు పలు అంశాలపై సదస్సు లో చర్చించనున్నట్లు డా.ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రో.వైస్‌ఛాన్సలర్ డా.ఆదిరెడ్డి రమేష్, సివిల్ విభాగాధిపతి డా.బి.రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులు మండలాభివృద్ధిపై దృష్టి పెట్టాలి- ఎంపిపి పెంకే సత్యవతి




**పెద్దాపురం, మేజర్‌న్యూస్** : అధికారులు మండలాభివృద్ధిపై దృష్టి సారించాలని పెద్దాపురం మండల పరిషత్ అధ్యక్షులు పెంకే సత్యవతి అన్నారు. సోమ వారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపిడిఓ డి.శ్రీలలిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి పెంకే సత్యవతి పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలసీజన్‌కావడంతో రైతులకు వ్యవసాయాధికారులు అందుబాటులో ఉండాలని, అలాగే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. అనంతరంశాఖలవారీగాఅయాశాఖలఅధికారులు ప్రగతిని, చేస్తున్న అభివృద్ధి పనులను వివరించారు. ఈసమావేశంలో తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ,సర్పంచ్ తోటరామకృష్ణ, ఎంపిటిసిలు,సర్పంచ్‌లు,వివిధశాఖలఅధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలను పరిష్కరించిన ఏఈ శ్రీనివాస్



**ధవళేశ్వరం,మేజర్‌న్యూస్** : ధవళేశ్వరం రాజీవ్‌కాలనీలోని ప్రజలు గత కొంతకాలంగా విద్యుత్ సమస్యతో బాధపడుతున్నారు.
ఈసమస్యపై ధవళేశ్వరం ఏఈ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేయగానే తక్షణం స్పందించి విద్యుత్ సమస్య వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆదేశాలందుకున్న సిబ్బంది వెంటనే రాజీవ్‌కాలనీలోని విద్యుత్ సమస్యలంటినీ పరిష్కరించారు. దీంతో రాజీవ్ కాలనీ వాసులు ఏఈ శ్రీనివాస్‌కు తమ కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాలో వరికి నీటి కొరత లేదు

## - జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : తూర్పుగోదావరి జిల్లాలో సార్వా సీజన్‌లో వరి ప్రధానమైన పంట, సుమారు 74000 హెక్టారులో వరి సాగు చేసే అవకాశముందనీ జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సోమవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. ఇప్పటి వరకు త్వరితగతిన నారుమళ్లు పోయుట జరుగు చున్నదన్నారు. 3800 హెక్టార్ల నారు మళ్ళు అవకాశముండగా 2000 హెక్టారులో నారుమళ్లు వేయుట జరిగినదన్నారు. అదేవిధంగా 7 మండలాలు తప్ప, మిగతా అన్ని మండలలో వరి నాట్లు జరుగుచున్నట్లు తెలిపారు . ఇప్పటివరకు 305 హెక్టారుల విస్తీర్ణంలో వరినాట్లు, ముఖ్యముగా చాగల్లు, గోకవరం, సీతానగరం దేవరపల్ల కొవ్వూరు నిడదవోలు రాజమండ్రి రాజానగరం అనపర్తి బిక్కవోలు మండలాల్లో ముమ్మరంగా జరుగుతున్నవన్నారు. జిల్లాలో ఎటువంటి నీటికొరత లేదనీ, ఈ సీజన్లో జూన్ ఒకటవ తారీఖున నీటివిడుదల చేయుట జరిగినదనీ పేర్కొన్నారు. అంతే కాకుండా జిల్లాలో సుమారు 45,000 వ్యవసాయ విద్యుత్ బోర్లు కూడా ఉన్నందున, నారుమళ్లకు గానీ , నాట్లకు గాని ఎటువంటి నీటికోరత లేదనీ తెలియ చేశారు.

# 28 నుండి దశ కోటి కృష్ణ మంత్ర జప మరియు సరస్వతీ మహాయాగము



**కాకినాడ, మేజర్ న్యూస్** : కృష్ణ పరమాత్మ అనుగ్రహం అందరి పై ఉండాలన్న ఉద్దేశంతో ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ ఆజ్ఞతో పూజ్య మాహులీ ఆచార్యుల అనుగ్రహంతో ఆధ్యాత్మిక విద్యా ప్రతిష్టానం (కడప) ఆధ్వర్యంలో ఈ నెల 28, 29 రెండు రోజులపాటు సుధా పండితులు డాక్టర్ మాళిగి విద్యానిధి ఆచార్య స్వీయ పర్యవేక్షణలో దశకోటి కృష్ణ మంత్ర జప మహాయాగము మరియు సరస్వతీ మహా యాగము నిర్వహిస్తున్నట్లు కాకినాడ మధ్వసభ కమిటీ సంయుక్త కార్యదర్శి డాక్టర్ యాతగిరి పరశురామ్ తెలిపారు. హిందూ సమాజంలో ధార్మిక తత్వాన్ని ఆధ్యాత్మికతను పెంచాలని ఉద్దేశంతో గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని పండిత డాక్టర్ విద్యానిధి ఆచార్ నిర్వహిస్తున్నారని ఈ సంవత్సరం మరింత వైభవంగా నిర్వహించాలన్న సంకల్పం చేశారని కావున తెలుగు రాష్ట్రాలలో ఉన్న భక్తులందరూ ఈకార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగావిజ్ఞప్తిచేశారు. ఇతర వివరాలకు 8897956536, 9398048813 లో సంప్రదించవచ్చున్నారు. జూన్ 28న ఉదయం 8 గంటలకు గోపూజతో ఈ విశేష కార్యక్రమం ప్రారంభమవుతుందని, 9 గంటలకు పుణ్యాహవచనము మరియు రుత్విక్ వరుణ కార్యక్రమం, 10 గంటలకు ప్రధాన దేవత ప్రతిష్టానము, 11:30 గంటలకు మహా మంగళహారతి, సాయంత్రం 6:30 గంటలకు శ్రీ సత్యభామ రుక్మిణి సమేత శ్రీ కృష్ణ పరమాత్మని వివాహ మహోత్సవము, రాత్రి 8 గంటలకు ప్రసాద వితరణ జరుగుతుంది. 29వ తేదీన ఉదయం ఏడు గంటలకు దశకోటి కృష్ణ మహా మంత్ర జప మహా యాగము మరియు సరస్వతి మహాయాగము జరుగుతుందన్నారు. 9:30 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం. 10 గంటలకు ముఖ్య అతిథుల ఉపన్యాస కార్యక్రమం ఉంటుంది విద్యార్థిని విద్యార్థులకు సరస్వతి కంకణము పుస్తకము పెన్నులు ఉచితంగా అందజేయ పడుతుంది. భక్తులు తమ గోత్రనామాలను ఎం శేషగిరిరావు 9704925518 కి పంపాల్సి ఉంది. సేవా వివరాలు సంపూర్ణ హోమ యజమానత్వము, కృష్ణ హోమ యజమానత్వము ,సరస్వతి హోమ యజమానత్వము, అన్న సంతర్పణ సేవ, పండిత సంభావన సేవ వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశారని, భక్తులు పై సేవా కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా పండితు డాక్టర్ విద్యానిధి ఆచార్ విజ్ఞప్తి చేశారు.

# జగ్గంపేటలో ఘనంగా ఒలింపిక్ రన్ నిర్వహణ




-ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వైఆర్కె.శ్రీనివాస్

**జగ్గంపేట,మేజర్న్యూస్** : ఒలింపిక్ అసోసియేషన్ కాకినాడ వారి సౌజన్యంతో ఒలింపిక్ రన్ - 2025 జగ్గంపేటలో ఘనంగా నిర్వహించారు ఒలింపిక్ గేమ్స్ జూన్ 23 1894 సంవత్సరంలో ఏథెన్స్ లో ప్రారంభమైన సందర్భాన్ని పురస్కరించుకుని జగ్గంపేట పట్టణం లోని హై స్కూల్ నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు వరకు విద్యార్థిని విద్యార్థులు, క్రీడాకారులచే ఒలింపిక్డే ర్యాలీ జూడో జిమ్మ అండ్ కరాటి మాస్టర్ టీవీవి రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ఒలింపిక్ రన్ ప్రారంభించి క్రీడాజ్యోతి పట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలు బహుకరించారు. ఈసందర్భంగా సీఐ వైఆర్కె మాట్లాడుతూ క్రీడాకారులు రాణించి జాతీ య స్థాయిలో ఎదగాలన్నారు. ఒలింపిక్ క్రీడల ద్వారా దేశానికి గౌరవం, శాంతి, ఐక్యత ప్రోత్సహించడం వంటివి ఏర్పడుతాయన్నారు. క్రీడాకారులుగా రాణిస్తే ప్రభుత్వం వారిని గుర్తించి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ టీవీఎస్ రంగారావు, డ్రిల్ మాస్టర్ నాగమణి, టిలక్ష్మణరావు, కేసాయికృష్ణ, వై దేవి కృష్ణ, ఎం వెంకటేష్, జయంత్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిన కూటమి ప్రభుత్వం




-మాజీ ఎమ్మెల్యే సత్తి

**అనపర్తి, మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని, అన్ని వర్గాల ప్రజలతోపాటు ముఖ్యంగా విద్యార్థులను,యువతను మోసం చేసిందని అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణ రెడ్డి అన్నారు. వైఎస్ఆర్సిపి అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు తూర్పుగోదావరి జిల్లా యువజన విభాగం ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి యువజన విభాగం రీజినల్ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో రాజమండ్రి కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం జరిగిన యువత పోరు కార్యక్రమంలో పాల్గొనడానికి రాష్ట్ర వైఎస్సార్సీపి యువజన విభాగం సంయుక్త కార్యదర్శి నల్లమిల్లి విజయ రెడ్డి, నియోజకవర్గం యువజనవిభాగం అధ్యక్షుడు పడాలదుర్గారెడ్డిల ఆధ్వర్యంలో అనపర్తిలోని పార్టీ కార్యాలయం నుండి మోటార్ సైకిళ్ళు ,కార్లపై తరలి వెళ్లారు. ఈ కార్యక్రమాన్ని మాజీ డా.సత్తి సూర్యనారాయణ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి నాయకులు చేసిన వాగ్దానాలు ఎన్నికల అనంతరం మర్చిపోయారని అవి గుర్తుచేసి ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా వైఎస్ఆర్సిపి పోరాడుతుందని ఇందులో భాగంగానే ఈరోజు యువత పోరు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ అలాగే ప్రతి నిరుద్యోగికి నెలనెలా నిరుద్యోగభృతి 3000 తక్షణమే అమలు చేయాలని గడచిన సంవత్సరం కూడా విడుదల చేసి రాష్ట్రంలో యువత, విద్యార్థులు ఆదుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాల పరిరక్షణకై మొక్కలు నాటిన సచివాలయం-5 ఈవో గోవింద్



**ధవళేశ్వరం,మేజర్న్యూస్** : ధవళేశ్వరం సచివాలయం -5 ఈవో గోవిందరావు సోమవారం రాజీవ్ కాలనీ నందు పరిసరాల పరిరక్షణకు మొక్కలు నాటడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిరక్షణకై మొక్కలు నాటడం ప్రతీఒక్కరి కర్తవ్యమని గుర్తు చేశారు. అంతే కాకుండా మొక్కలకు నీరు పోసి సక్రమంగా ఎదిగేలా చూసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులంతా పాల్గొన్నారు.

# రెండవ విడత ర్యాంకుల కేటాయింపు

**కాకినాడ, మేజర్ న్యూస్** : ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ & ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపిసెట్)-2025 ప్రవేశ పరీక్షకు సంబంధించి ఇప్పటివరకు ర్యాంకులు పొందకుండా ఉండి 10+2 గ్రూప్ మార్కులను డిక్లరేషన్ ఫారంలో అప్లోడ్ చేసిన ఇంటర్ మరియు ఇతర బోర్డుల విద్యార్థులకు రెండవ విడత (సెకండ్ ఫేజ్) ర్యాంకులను కేటాయిస్తున్నట్లు ఏపి ఈఏపిసెట్ కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు.

ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఏపి మరియు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డులు కాకుండా అందుబాటులో లేని ఐసిఎస్ఈ, సిబిఎస్ఈ, ఏపిఓఎస్ఎస్, ఎన్ఐఓఎస్, ఆర్జియుకేటి, డిప్లమో మరియు ఇతర బోర్డులకు చెందిన విద్యార్థుల 10+2 గ్రూప్ మార్కులను డిక్లరేషన్ ఫారంలో అప్లోడ్ చేసిన విద్యార్థులకు సోమవారం ర్యాంకులు కేటాయించినట్లు వివరించారు. అలాగే అగ్రిక్చలర్ & ఫార్మశీ విభాగానికి సంబంధించి ఐసిఎస్ఈ, సిబిఎస్ఈ, ఏపిఓఎస్ఎస్, ఎన్ఐఓఎస్, ఆర్జియుకేటి, డిప్లమో మరియు ఇతర బోర్డుల విద్యార్థులకు బుధవారం ర్యాంకులు కేటాయిస్తామన్నారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీలో ఉత్తీర్ణులైన ఏపి మరియు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డులకు చెందిన విద్యార్థులకు శనివారం ర్యాంకులను విడుదల చేస్తామని కన్వీనర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు. విద్యార్థులకు సంబంధించి ర్యాంకు కార్డుల డౌన్లోడ్ మరియు ఏపి ఈఏపిసెట్ అప్డేట్స్ కొరకు ఏపి ఈఏపిసెట్-2025 వెబ్సైట్ https://cets.apsche.ap.gov.inను సందర్శించాలని కన్వీనర్ సూచించారు.

# ఉడిపి స్వామిజీకి ఘనస్వాగతం



**రాజోలు, మేజర్ న్యూస్** : ఉడిపి అష్ట మఠములలో శిరూర్ మఠం స్వామీజీ శ్రీశ్రీ వేదవర్ధన్ తీర్థ స్వాములవారు తాటిపాక మఠం విచ్చేసి శ్రీ సత్య విష్ణు తీర్థ స్వామి వారి బృందావన సన్నిధానం నందు ఊంజల సేవ మరియు సాయంకాల పూజ నిర్వహించినారు. కార్యక్రమంలో స్వాములవారి శిష్యులు మరియు కోనసీమ మధ్వ గృహస్తులు రాచూరి జానకి రామారావు, సబ్నివిసు నారాయణరావు, దేవరకొండ వెంకట హనుమ ప్రసాద్, దేవరకొండ రాఘవేంద్రరావు, బిలిగిరి తులసీరామ్, బిలిగిరి హేమంత్ ఆచార్యులు పాల్గొన్నారు. శ్రీ స్వాములవారికి శ్రీ మఠం ఆంజనేయస్వామివారి దేవస్థానం ఫౌండర్ ట్రస్టీ రాచూరి కళ్యాణ్ చక్రవర్తి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఉడిపి స్వామీజీ శ్రీకృష్ణదేవర పర్యాయము వచ్చే సంవత్సరం జనవరి 18 నుండి మొదలవుతుందని ఆ కార్యక్రమానికి భక్తులందరినీ ఆహ్వానించినారు. రాచూరి కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ సత్యబోధ తీర్థుల శిష్యులే శ్రీ సత్యవిష్ణు తీర్థులని, ఈ చరిత్రను స్వామీజీకి వివరించారు. ఈ ప్రాంతంలో మూల బృందావనం కలిగిన ఆధ్యాత్మిక క్షేత్రం మీద ఒక్కటేనని చెప్పారు.

# పట్టణం మాదిగ దండోరా నూతన కమిటీ ఎన్నిక



**– ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ డాక్టర్ సామ్రాట్ మధు**

అమలాపురం, మేజర్ న్యూస్ : పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో 31 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేసి వర్గీకరణ సాధించుకొని వికలాంగుల కొరకు గుండె జబ్బులు పిల్లల కోసం, వితంతువుల కోసం అనేక పోరాటాలు చేసి విజయం సాధించారని కోనసీమ జిల్లా దండొర ఇంచార్జ్ డాక్టర్ సామ్రాట్ మధు అన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఒక మాదిగల కోసమే కాకుండా అన్ని కులాల కోసం పోరాటం చేసి ఘనవి జయం సాధించారన్నారు. అందరూ మాదిగలు ఐకమత్యంగా ఉండి మన హక్కులు సాధించుకోవాలి అని కోరారు. సీనియర్ దండోరా నాయకులు గంపల సత్య ప్రసాద్ మాదిగ సారధ్యంలో ఈ సమావేశం జరిగింది. సత్య ప్రసాద్ మాట్లాడుతూ వచ్చే నెల ఏడో తేదీన దండోరా 31 వసంతాలు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి మాదిగ పేటలో దండోరా జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఆ రోజు సంక్రాంతి పండుగ ఎలా చేసుకుంటామో అలా చేసుకోవాలన్నారు. ఆరోజు పద్మశ్రీ కృష్ణ మాదిగ జన్మదినం కాబట్టి ప్రతి ఒక్క మాదిగ యువకులు రక్తదానాలు అన్నదానాలు చెయ్యాలని సత్య ప్రసాద్ పిలుపునిచ్చారు. అనంతరం అమలాపురం పట్టణం మాదిగ దండోరా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అమలాపురం పట్టణ దండోరా అధ్యక్షులు గా గంపల విజయ్ మాదిగ, గౌరవ అధ్యక్షులుగా పాపగంటి కోటేష్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తొామండ్ర విజయ మాదిగ, అధికార ప్రతినిధిగా దువ్వ సత్యనారాయణ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా పలివెల క్రాంతి కుమార్ మాదిగ, ఉపాధ్యక్షులుగా కండ్రకోట నవీన్ మాదిగ, కంకిపాటి మోహన్ తేజ మాదిగ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కో ఇన్చార్జ్ డాన్ సూరి మాదిగ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా అధ్యక్షులు సవరపు బైరవమూర్తి మాదిగ, సీనియర్ దండోరా నాయకులు ఆకుమర్తి ఆశీర్వాదం, నియోజవర్గం ఇన్చార్జ్ ఆకుమర్తి రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగుల నిరసన




**కాకినాడ,మేజర్‌న్యూస్** : ఉద్యోగుల బదిలీలలో హేతుబద్ధీకరణకు సంబంధించిన జీవోలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సచివాలయ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక కాకినాడ మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ స్థానిక సంస్థలలో (యుఎల్‌బి లు) జీఎస్ డబ్ల్యూఎస్ వ్యవస్థ కింద పనిచేస్తున్న ఉద్యోగులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవోలకు సంబంధించి పలు సమస్యలు ఎదురౌతున్నాయన్నారు. ఉద్యోగులు తమ స్వస్థల మండలంలో పనిచేయడాన్ని నిషేధిస్తుందని, ఇది యూఎల్బీ ప్రాంతాలలో తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోందన్నారు. పట్టణ ఉద్యోగులకు మండల్ కాకుండా స్థానిక వార్డును బదిలీలకు యూనిట్‌గా పరిగణించాలని కోరారు. మిగులు సిబ్బందిని ఎలా గుర్తించి నిర్వహిస్తారనే దానిపై జీవోలో స్పష్టత లేదన్నారు. పారదర్శక ప్రమాణాలు లేకుండా డిప్యుటేషన్లు జరగవచ్చనే ఆందోళన ఉందని,పూర్తి హేతుబద్ధీకరణతో మార్గదర్శకాలు జారీ చేసిన తర్వాత మాత్రమే బదిలీలను ప్రారంభించాలన్నారు. చాలా మంది ఉద్యోగులు ఐదు సంవత్సరాలకు పైగా సర్వీస్ పూర్తి చేసి పదోన్నతి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. బదిలీలు ప్రారంభించే ముందు పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు, నోషనల్ ఇంక్రిమెంట్‌లు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాలను విడుదల చేయాలని కోరారు. బదిలీలు సీనియారిటీ ఆధారంగా పారదర్శక పద్ధతిలో జరగాలని, సిఫార్సు లేఖలు లేదా ఇతర అనధికారిక కారకాల ప్రభావంతో కాదన్నారు.రెండు రోజుల్లో స్పష్టత లేనప్పుడు, ఉద్యోగులు పెన్-డౌన్ సమ్మెలు వంటి శాంతియుత నిరసన చేస్తామన్నారు. అనంతరం మునిసిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పలువురు వార్డు సెక్రటరీలు, అడ్మినిస్ట్రేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ గ్రీవెన్స్‌లో సమస్యలపై వినతులు



**రంపచోడవరం, మేజర్ న్యూస్** : స్థానిక ఐటిడిఏ కార్యలయంలో వివిధ శాఖల అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని గిరిజన సంక్షేమశాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి.అంబేద్కర్ మాట్లాడుతూ ఈవారం వివిధ సమస్యలపై 52 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులుపూర్తిస్థాయిలోపరిశీలించిసమస్యలు పరిష్కరించా లని సంబంధిత అధికారులను ఆదేశించారు. రంపచోడవరం మండలం సూర్లవాడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తరలించారని, దానిని తిరిగి పునరుద్ధరించాలని కుర్ల సంజీవరెడ్డి, కుర్ల కమలహాసన్ రెడ్డి దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం చిన్న గెద్దాడ గ్రామంలో 2023 సంవత్సరంలో బజార్ నిర్మాణానికి సంబంధించిన డబ్బులు చెల్లించాలని పంచాయతీ సర్పంచ్ వడగల ప్రసాద్ దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం ప్రభుత్వ హైస్కూల్లో 285 మంది విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులను నియమించాలని హై స్కూల్ విద్యా కమిటీ ఛైర్మన్ దుమంతు సుందర్ సింగ్ దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, రంపచోడవరం పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, అడిషనల్ డిఎంహెచ్వో జి.శిరీష, డిఎల్‌పిఓ నరసింహా రావు, డిఎల్‌డివో కె.కోటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ రవి కుమార్, పిహెచ్ఓ దేవదానం, ఏఎంఓ విజయ భాస్కర్, డిఎంఓ విజ్ఞాన శ్రీ, వెలుగు డిపిఎం పరమేశ్వరరావు, ఏడిఏలు సిహెచ్ కేవీ చౌదరి, సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారిని యం.సావిత్రి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి.వెంకటరమణ, మల్లికార్జున రావు, సుబ్బారావు, డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, డిప్యూటీ తాసిల్దారులు శ్రీధర్, రవీంద్రబాబు, త్రిమూర్తులు, శ్రీరాములు, సూపర్డెంట్ బి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సేవలు విస్తృతం చేయాలి



**రాజమహేంద్రవరం ,మేజర్ న్యూస్** :వైద్యఆరోగ్యశాఖలో తిరుపతి రావు వంటి వారిని చూసి ప్రేరణ పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌డాబి.సౌభాగ్యలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం జీజిహెచ్ కార్యాలయంలో తిరుపతిరావును ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. ఒక యూనిట్ రక్తదానంతో మరో ముగ్గురికి ప్రాణదానం చేయవచ్చు , రక్త దానం పై ప్రజల్లో చైతన్యం కలిగించే కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె కోరారు. ప్రభుత్వ వైద్య కళాశాల లోని వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల నందు విధులు నిర్వహిస్తున్న జి.తిరుపతి రావు ఇంతవరకు 25 సార్లు రక్తదానం చేసి యువతకు, సహా ఉద్యోగులకి ఆదర్శంగా నిలిచారన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో కరోనా సమయంలో స్వచ్ఛంద సేవలు అందించినందుకు మరియు రక్తదానం చేయడమే కాక అనేకమందిని ప్రోత్సహించి నందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇటీవల విజయవాడలో రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో అభినందించి దుశ్శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్రగవర్నర్ గారి చేతులమీదుగా అత్యధిక మందినీ రక్తదానం చేసినందుకు తిరుపతి రావు అభినందిస్తూ 2022 సంవత్సరంకు చెందిన ప్రశంసాపత్రము అందచేశారు.

# ‘పోలవరం’ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

**– సిపిఐ డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్**



**రంపచోడవరం ,మేజర్‌న్యూస్** :‘పోలవరం’నిర్వాసితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఐ రంపచోడవరం డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్ డిమాండ్ చేసారు. నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రంపచోడవరం ఐటీడీఏ వద్ద ఏజెన్సీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో దీక్ష సోమవారం నిర్వహించారు. ఈ దీక్షలకు సిపిఐ డివిజన్ కార్యదర్శి దీక్షా శిబిరం వద్దకు వెళ్లి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ నిర్వాసితుల సమస్య పరిష్కారం నోచుకోక సంవత్సరాలు గడుస్తుందని, అధికారులు దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా వినతి పత్రాలు బుట్టదాకలవుతున్నాయే కానీ పరిష్కారానికి నోచుకోవడం లేదని కుమార్ అన్నారు. ప్రస్తుత ఐటీడీఏ పీవో గతంలో ఆర్ అండ్ ఆర్ అధికారిగా పనిచేసి ఉన్నారని, దేవీపట్నం మండలంలోని నిర్వాసితుల సమస్యలు ఆయనకు పూర్తిగా తెలిసినా సమస్య పరిష్కరించడంలో వైఫల్యం చెందారని కుమార్ ధ్వపేర్కొన్నా.రునిర్వాసితులసమస్యలు పరిష్కరించా లని సిపిఐ డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్ డిమాండ్ చేసారు. సమస్యలపై అవగాహన కలిగిన అధికారులు ఈ విధంగా వ్యవహరిస్తే నిర్వాసితులు వారి సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. రంపచోడవరంలో ఆర్ అండ్ ఆర్ అధికారి ఆఫీసుకు రావడం లేదని నిర్వాసితులు వారి సమస్యపై వినతి పత్రాలు తీసుకొని కార్యాలయం వద్దకు వచ్చి పడిగాపులు కాచి వెనుతిరుగుతున్నారని కుమార్ పేర్కొన్నారు.

# నిర్వాసిత గిరిజనులకు భూమి తక్షణమే ఇవ్వాలి








**– ఐటీడీఏ ఎదుట కొండమొదలు గిరిజనులు దీక్షలు**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** 2017లో కొండమొదలు పెద్దలతో ప్రభుత్వం కుదుర్చుకున్న ఎంవోయు ప్రకారం నిర్వాసిత గిరిజనులకు 426 ఎకరాల భూమి తక్షణమే ఇవ్వాలని ఏజెన్సీ గిరిజన సంఘం నేతలు డిమాండ్ చేసారు. అలాగే కత్తనాపల్లి గ్రామంలోని 86 కుటుంబాలకు వెంటనే నష్టపరిహారం అందించాలన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులైన కొండమొదలు పెద్దలతో ప్రభుత్వం 2017లో కుదుర్చుకున్న ఎంఓయు ప్రకారం ఆదివాసులకు నష్ట పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నుంచి కొండమొదలు పంచాయతీ సర్పంచ్ వేట్ల విజయ రంపచోడవరంలో ఐటీడీఏ కార్యాలయం ముందు నిరసన దీక్షను చేపట్టారు. ముందుగా రంపచోడవరం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఐటీడీఏ కార్యాలయం వరకు కొండమొదలు పంచాయతీ గిరిజనులు ర్యాలీగా వచ్చారు. అనంతరం ఏజెన్సీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఇల్లా రామిరెడ్డి, వేట్ల విజయకు ఎర్ర కండువా వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాసితులు సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకూ పోరాడాలని, పోరాటం తప్ప మరొక మార్గం లేదన్నారు. ఈ దీక్షకు ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు వంజం జోగారావు అధ్యక్షత వహించారు. ప్రధాన వక్త, రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ దంతులూరి వర్మ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి రెండు దశాబ్దాలు గడిచినా ఇంకా నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఏ ప్రాజెక్టు నిర్మించినా ఆ ప్రాజెక్టు వలన నిర్వాసితులవుతున్న వారందరికీ నష్టపరిహారాన్ని చెల్లించిన తర్వాతనే ప్రాజెక్టును మొదలు పెట్టాలని చట్టంలో ఉన్నా సరే ప్రభుత్వం బలవంతంగా ప్రజలను ఆ ప్రాంతం నుంచి గెంటివేస్తుందన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి పూర్తి నష్టపరిహారం చెల్లించకుండా బలవంతంగా గెంటివేసిన వాళ్లలో కొండ మొదలు పంచాయతీ ప్రాంత ప్రజలు ఉన్నారన్నారు. ప్రాజెక్టు శంకుస్థాపన చేసిన దగ్గర నుంచి తమకు పూర్తి నష్టపరిహారం కావాలని పోరాడుతున్న క్రమంలో 2017 జూన్ 22వ తేదీన కొండమొదలు పెద్దలతో ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుందని వారు పేర్కొన్నారు. 8 సంవత్సరాలు గడిచినా ఇప్పటికి రాజకీయ నాయకులు గానీ, ప్రభుత్వ అధికారులు గానీ పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే ఈ తొలకరికి భూమి అప్పగించాలని, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులందరికీ భూమి, అడవిలో సంపూర్ణమైన పునరావాసం ఇవ్వాలని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితుల సమస్యలన్నీ పరిష్కరించాలని, కొండమొదలు నేలదోనెలపాడు (ఆర్ & ఆర్ కాలనీ) ఆదివాసీ నిర్వాసితులకు ప్రభుత్వం ప్రత్యేకంగా అమలు చేయాల్సిన హామీలను అమలు కోసం కొండ మొదల పంచాయతీ సర్పంచ్ వేట్ల విజయ చేపట్టిన నిరసన దీక్షకు మద్దతు తెలియజేయాలని, వారి పోరాటంలో భాగస్వాములమవుదామని పిలుపునిచ్చారు. కొండమొదలు సర్పంచ్ వేట్ల విజయ మాట్లాడుతూ కత్తనాపల్లి గ్రామంలోని 86 కుటుంబాలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని, ఈ దీక్షకు మద్దతుగా ఈనెల 24వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రైతు కూలీ సంఘం (ఆం.ప్ర.) ఆధ్వర్యంలో పిలుపునిచ్చామని తెలిపారు. ఈకార్యక్రమంలో అన్ని వామపక్ష, గిరిజన, ఆదివాసీ సంఘాల నాయకులు, మేధావులు, ప్రజాతంత్ర వాదులు అందరూ పాల్గొని పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కోసం అండగా మద్దతుగా నిలబడమని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి కుంజా దూలన్న, ఏపి రైతు కూలీ సంఘం ఉమ్మడి గోదావరి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి ఉప్పెన కిరణ్, సిపిఐ నాయకులు కుమార్, హ్యూమన్ రైట్స్ వాచ్ నాయకులు బాలు అక్కిస, ఎన్‌జిఓ సంఘం అధ్యక్షులు బొర్రా అజయ్ కుమార్, హ్యూమన్ రైట్స్ ఫోరమ్ నాయకులు రా, పిఓడబ్ల్యూఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనసూయ, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎన్.భాస్కర్, నాయకులు కిరణ్, ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు వేట్ల సత్యన్నారాయణ తదితర సంఘాల నాయకులు, పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత గ్రామాల నుండి 200 మంది ప్రజలు పాల్గొన్నారు.

# పెరవలి పిహెచ్‌సి వైద్యాధికారిగా డాక్టర్ రాజనాల ప్రసాద్





**–వైద్యాధికారి 2 గా డాక్టర్ ఈ.తేజశ్రీ**

**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా డాక్టర్ రాజనాల ప్రసాద్ జూన్ 23వ తేదీ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో 2012-2019 సంవత్సరాల మధ్యకాలంలో పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా చక్కటి సేవలు అందించిన రాజనాల ప్రసాద్ తదుపరి ఉండ్రాజవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వెళ్లి సాధారణ బదిలీలలో భాగంగా తిరిగి పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యాధికారిగా రావడం జరిగింది. అదేవిధంగా సాధారణ బదిలీలలో భాగంగా నిడదవోలు అర్బన్ ఆరోగ్య కేంద్రం డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఈ. తేజశ్రీ పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వచ్చి వైద్యాధికారి-2 గా పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.

# రంగరాయ ప్రిన్సిపాల్‌కు జాయినింగ్ రిపోర్టు అందజేసిన పేపకాయల



**– అభినందించిన పలువురు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** మొన్న జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా ఏపీ ఎన్‌జిజిఓ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి అయిన పేపకాయల వెంకటకృష్ణని జిజిహెచ్ నుండి రంగరాయ మెడికల్ కాలేజ్‌కు బదిలీ చేసినందున, వారు రంగరాయ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణువర్ధన్‌ని కలసి వారికి జాయినింగ్ రిపోర్టు ఇచ్చిన సందర్భంగా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు గుద్దటి రామ్మోహన్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్, జిల్లా సహాయ అధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు మూర్తి బాబు, సంయుక్త కార్యదర్శి చార్లెస్ పాల్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు, మరియు మాజీ జిల్లా అధ్యక్షులు రాయుడు మరియు బూరిగ ఆశీర్వాదం, కరప యూనిట్ అధ్యక్షులు చౌదరి మరియు జి.జి.హెచ్.ఆఫీస్ సిబ్బంది వెంకట కృష్ణని అభినందించి యున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఏ విధంగా జిజిహెచ్‌లో పనిచేస్తూ అసోసియేషన్‌కు వెన్నంటి ఉంటూ తమ సేవలు అందించినారో, అదే విధంగా ఇప్పుడు కూడా ఆర్ఎంసిలో పనిచేస్తూ అసోసియేషన్ కు తమ సేవలు అందించవలసిందిగా కోరి ఉన్నారు.

# మహోన్నత దేశభక్తుడు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**ఎటపాక, మేజర్ న్యూస్ :** డాక్టర్ శ్యాం ప్రసాద్ వర్ధంతిని పురస్కరించుకొని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో సోమవారం శ్యాం ప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చింత దుర్గారావు అధ్యక్షతన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మండల అధ్యక్షులు నలజాల శ్యాంప్రసాద్, భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడే సతీష్ కుమార్ నాయక్ మాట్లాడుతూ భారతదేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు విశేషమైన కృషి చేసి, ప్రతి భారతీయుడికి ప్రేరణగా నిలిచిన భరత మాత ముద్దుబిడ్డ, రాజనీతిజ్ఞుడు, డాక్టర్ శ్రీ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ విద్యావేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, భారతీయ జనసంఘ్ వ్యవస్థ స్థాపకులు, డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 72వ వర్ధంతి (బలిదాన్ దివాస్) సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుందాం, దేశ సమైక్యత సమగ్రత కోసం ఏక్ దేశ్ మే దోవిధాన్, దో ప్రధాన్,దో నిషాన్ నహి చలగే అని నినదించారని, సమున్నత సమైక్య భారత్ కోసం పోరాటం చేసిన ప్రాణాలు అర్పించిన మహోన్నత దేశ భక్తుడని కొనియాడారు. ప్రతీ భారతీయులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మడకం వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు కొరసా రామకృష్ణ, మేకల రాజు, సోడా శేఖర్, పాయం సంతోష్, తెల్లం శ్రీను, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 12 అర్జీలు

**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 12 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. ఈఅర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులనుఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఇ రవిశంకర్, హెచ్‌డబ్ల్యూఓలు,ఐసిడిఎస్ అధికారులు,డివిజన్‌లోని వివిధశాఖల డివిజన్‌స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ మరియు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కల్పనా సెంటర్ నందు నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలపైన, హెల్మెట్ వాడకం పైన, ట్రాఫిక్ రూల్స్ పైన, సైబర్ నేరాలపైన సోమవారం కాకినాడ ట్రాఫిక్-1 పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మోటార్ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ గవర్నమెంట్ వారు జారీ చేసిన నంబర్ ప్లేట్లను మాత్రమే వాడాలని, మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, రాష్ అండ్ నెగ్లిజెన్స్ గా డ్రైవ్ చేయరాదని, మాడిఫైడ్ సైలెన్సర్లు వాడరాదని, సెల్‌ఫోన్లో మాట్లాడుతు డ్రైవింగ్ చేయొద్దని, ట్రాఫిక్ రూల్స్ తప్పని సరిగా పాటించాలని, ఎం.వి. యాక్ట్ కొత్త చట్టం ప్రకారం తప్పు చేసిన వాహనదారులకు భారీ జరిమానాలు విధించబడునని తెలియజేయడం జరిగినది. తదుపరి సైబర్ నేరలలో భాగముగా ఆన్లైన్ మోసాలు, ఫేక్ లోన్స్ మోసాలు, ఆన్లైన్ జాబ్స్/వర్క్స్, డిజిటల్ అరెస్టులు, 112/100, 1930, 1972 కాల్స్ యొక్క ఉపయోగములు గురించి వివరించినారు. ఈ కార్యక్రమం నందు ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్ ఎన్.రమేష్ మరియు ట్రాఫిక్